RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ | బుధవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 197 | జులై 02, 2025 | వెల : రూ.3-00



రోడ్ల పైన చెత్త వేస్తే జరిమానా తప్పదు

3లో..



# సిగాచి పై సమగ్ర దర్యాప్తు

- మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం
- భవిష్యత్తులో ఇలాంటి ఇన్సిడెంట్స్ రిపీట్ కాకుండా కార్యాచరణ
- సిగాచి కెమికల్స్ పరిశ్రమ పరిశీలనలో సీఎం రేవంత్‌రెడ్డి

**వేద న్యూస్, సంగారెడ్డి :**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలోని రసాయన పరిశ్రమలో జరిగిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్రమైన దర్యాప్తునకు ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం సమగ్రమైన కార్యాచరణను రూపొందిస్తుందని చెప్పారు. ఈ ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ఒక కోటి రూపాయల చొప్పున పరిహారం అందే విధంగా చూస్తుందని తెలిపారు. పాశమైలారంలోని దుర్ఘటన జరిగిన రసాయన పరిశ్రమను ముఖ్యమంత్రి మంత్రులతో కలిసి మంగళవారం పరిశీలించారు. పరిశ్రమలోని రియాక్టర్ భారీ విస్ఫోటనం కారణంగా ఏర్పడిన పరిస్థితులు, శిథిలాలు, పరిశ్రమ సముదాయాన్ని పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను అధికారులను అడిగి తెలుసు కున్నారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామితో పాటు ఉన్నతాధికారులు, రెస్క్యూ బృందాలతో ఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం అక్కడే ఉన్నతస్థాయి సమావేశంలో పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదంపై ప్రాథమిక అంచనా కాకుండా నిపుణులతో అధ్యయనం చేయించి సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పలువురు బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆ కుటుంబాలను ఆదుకోవడంతో పాటు తదుపరి తీసుకోవలసిన చర్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మృతుల కుటుంబాలకు తక్షణ సహాయంగా ఒక లక్ష రూపాయలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున అందించాలని కలెక్టర్ ను ఆదేశించారు. తర్వాత ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. బాధాకరం. చాలా మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే నిన్నటి నుంచి మొత్తం యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ సహాయక చర్యలు చేపట్టారు. మంత్రులు, పోలీసులు ఉన్నతాధికారులు, ఫైర్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది అంతా శిథిలాల తొలగింపు, ఇతర సహాయక చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారని తెలిపారు.

ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ఇప్పటివరకు 36 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా కొంతమంది ఆచూకి దొరకలేదు. కంపెనీలో 143 మంది పనిచేస్తుండగా, వారిలో 58 మంది అధికారులకు టచ్ లోకి వచ్చారు. బీహార్, ఒరిసా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు చెందిన వారూ ఉన్నట్టు గుర్తించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాల కింద ఇంకా ఎవరైనా చిక్కుకుపోయారా అన్నది పరిశీలిస్తు

మిగతా 3వ పేజీలో..

SAHARA INDIA PARIWAR

## మాకు న్యాయం జరిగేదెప్పుడు..!

- ఏండ్లు గడుస్తున్న తీరని సహారా వివాదం
- ఇంతవరకు స్పందించని సంబంధిత అధికారులు

**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం లోని మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు. మా డబ్బులు వచ్చేది ఎప్పుడు మా బాధలు తీరేది ఎప్పుడు అంటూ తమ ఆవేదన ను వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డిపేట మండలం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సహారా ఇండియా పరివార్ లో బాండ్ల రూపంలో పది రకాల స్కీముల రూపంలో ప్రజలు కూలి నాలి చేసి దాచుకున్న డబ్బులు సహారా లో ఏజెంట్లు కట్టించారు. సహారా ఇచ్చిన బాండ్ తీసుకువెళ్లి ఏజెంట్ కు చూపించగా మా చేతిలో ఏమీ లేదు అని ఏజెంట్లు చెప్తున్నారు. మరి ఎక్కడికి వెళ్లి అడగమని అడగగా. సెంట్రల్ గవర్నమెంట్ ఒక లింక్ ద్వారా డబ్బులు మీ అకౌంట్లో పడతాయని చెబుతున్నారు. అది కూడా అప్లై చేశాము అని అడగ్గా 2022 లోపు గడువు తీరిన బాండైనా పాస్ బుక్ అయిన అప్లై చేసుకోవాలని అప్లై

మిగతా 4వ పేజీలో..



## కళాశాలలో మెరుగైన బోధన అందించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**వేద న్యూస్ :రాజన్న సిరిసిల్ల :**

జూనియర్ కళాశాలలో మెరుగైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఇంటర్ విద్య పై ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లతో సమీక్ష నిర్వహించారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఎనరోల్ మెంట్, ఇంటర్ పరీక్షా ఫలితాల, జూనియర్ కళాశాలలో మైనర్ రిపేర్, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలు, పోటి పరీక్షల శిక్షణ, ఫైర్ సేఫ్టీ, ఇతర మౌలిక సదుపాయాలు తదితర అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్

మిగతా 4వ పేజీలో..

## హక్కుల రక్షణకు పోరాటం


- జలాల విషయంలో రాజీ లేదు: సీఎం రేవంత్‌రెడ్డి
- 'గోదావరి-బనకచర్ల'పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని, మన హక్కులు కాపాడుకోవాలంటే కేంద్రంపై నిరంతరం పోరాటం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో గోదావరి-బనకచర్లపై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. ప్రాణహిత-చేవెళ్లను పక్కన పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతల చేపట్టారని, కమీషన్లకు కక్కుర్తి పడి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని విమర్శించారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన ప్రాజెక్టుతో 168 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారని ధ్వజమెత్తారు. ఏపీని బూచీగా చూపి పార్టీని పునరుజ్జీవం చేసుకునేందుకు ఫామ్ హౌస్ లో క్షుద్రపూజలు చేశారని ఆరోపించారు.

**- చంద్రబాబు రాగానే జలాల సెంటిమెంట్**

జగన్ సీఎంగా ఉన్నన్ని రోజులు ఏపీ ప్రాజెక్టుల గురించి కేసీఆర్, హరీశ్ రావు మాట్లాడలేదన్నారు. జగన్ దిగిపోయి, చంద్రబాబు రాగానే జలాల సెంటిమెంట్ ను కేసీఆర్ రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్ రావు చూశారని గుర్తు చేశారు. రాష్ట్ర నీటిహక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారని, ఇలా కాపాడతారని భావించినవాళ్లే రాష్ట్రానికి నష్టం



చేశారని విమర్శించారు. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీలు కేటాయించారని అందులో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని 2015లో సంతకం చేశారని ఆరోపించారు. కృష్ణా పరి

మిగతా 3వ పేజీలో..

## మా సమస్యలు తీర్చేదెవరు..?

**వేద న్యూస్, డోర్నకల్:**

ఎలమంచిలి తండా గ్రామపంచాయతీలో చినుకు పడితే చాలు, మోకాళ్ళ లోతు నీరు నిలిచిపోయి గ్రామస్తులకు నరకం చూపుతోంది. గత ప్రభుత్వ హయాంలో ఉన్న దుస్థితి ప్రస్తుత ప్రభుత్వంలోనూ కొనసాగుతుండటంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదని ఆవేదన చెందుతున్నారు. ఈ పరిస్థితి అంగన్‌వాడి కేంద్రానికి వెళ్లే చిన్నారులకు పెద్ద సమస్యగా మారింది. బురదమయమైన దారుల్లో చిన్నారులు నడవాలంటే జారి పడిపోతామేమోనన్న భయం వెంటాడుతోంది. అంతేకాదు, ఎలమంచిలి తండా గ్రామపంచాయతీ కార్యాలయం కూడా నీట మునిగిపోవడంతో పనుల నిమిత్తం వెళ్ళేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులుగా నిల్వ ఉన్న నీటి కారణంగా దుర్వాసన వెదజల్లుతోందని, దోమల బెడద ఎక్కువై ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సమస్యను పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి, నిలిచిపోయిన నీటిని బయటకు పంపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, తద్వారా తమ కష్టాలు తీర్చాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



## డాక్టర్స్ డే సందర్భంగా మెగా హెల్త్ క్యాంపు

**వేద న్యూస్, బోయినిపల్లి :**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో డాక్టర్స్ డే సందర్భంగా బోయినిపల్లి మండల కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఐఎంఏ సిరిసిల్ల, ఎఫ్ఓజిఎస్ఐ కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బోయినిపల్లి మండల కేంద్రంలోని చెన్నాడి రాధమ్మ ఫంక్షన్ హాల్ లో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించగా దాదాపు 500 మంది వరకు రోగులు పరీక్షలు నిర్వహించుకోగా రోగులకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు, హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ

వేద న్యూస్
బుధవారం, జులై 02, 2025

# పెయింటింగ్ మేస్త్రీస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా గబ్బెట ఎల్లేష్



**వేద న్యూస్, కాజీపేట :**

హన్మకొండ జిల్లా, కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రీస్, వర్కర్స్ యూనియన్ ఎన్నికల్లో గత సంవత్సరం అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్ ని మళ్లీ ఈ సంవత్సరం కూడా ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అధ్యక్షుని యొక్క పనితనం యూనియన్ పట్ల అంకితభావం, సంఘం పట్ల స్పష్టమైన అవగాహన ఎదుటివారికి సాయం చేయాలని సేవాతత్వం, పనిలో చురుకుదనం అన్ని కలగసిన యువ అధ్యక్షుడిని ఎన్నుకున్నామన్నారు. కొత్త యూనియన్ కమిటీ లో అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్ ను, గౌరవ అధ్యక్షుని గా సీనియర్ రాజకీయ నాయకుడు మైసరపు సిరిల్ లారెన్స్, ప్రధాన కార్యదర్శిగా కనకం శివకుమార్ లను ఎన్నుకున్నారు. అనంతరం శాలువాలతో సన్మానించి, కొత్త లెటర్ పాడ్ పత్రికాముఖంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్ మాట్లాడుతూ గత ఏడాది లాగే ఈసారి కూడా నా మీద నమ్మకం తో నన్ను ఎన్నుకునందుకు కృతజ్ఞుడిననీ, అందరికీ అన్ని విధాలుగా సహాయక సహకారాలు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరికి లేబర్ కార్డులు, కార్మికుల ందరికీ ఇన్స్యూరెన్స్ పాలసీ లు చేయించుకోవాలని అన్నారు. ఈ యొక్క నూతన యూనియన్ లో లీగల్ అడ్వయిజర్ మైసారపు ప్రకాష్, ముఖ్య సలహాదారులు అలిబిలి భిక్షపతి, ఐస్కె రాజు. ఇనుగాల సతీష్, బొల్లె శ్రీనివాస్, షేక్ జలీల్ అహ్మద్, కీర్తి సురేష్, ఉపాధ్యక్షులుగా దార్ల రాజ్ కుమార్, సంద్ర లాజర్, ఆవారి లక్ష్మణ్ , సదిరం భిక్షపతి సంయుక్త కార్యదర్శులుగా ఇల్లందుల ఐలేష్, సిర్సపల్లి శ్రీనివాసరావు, సిద్దంకి విల్సన్ రాజు, సింగారపు రమేష్, సాదినేని మల్లికార్జున స్వామి, మంద రాజకుమార్, సివ్వి తిరుపతయ్య, కనకం అనిల్, ఇనుగాల రాజు, గొర్రె దాసు గా ఉన్నారు. ఈ కార్యక్రమంలో పెయింటర్లు, వర్కర్లు పాల్గొన్నారు.

# ఆక్సిడెంట్ చేసిన వ్యక్తికి జైలు శిక్ష

**వేద న్యూస్,శాయంపేట:**

యాక్సిడెంట్ చేసిన వ్యక్తికి జైలు శిక్ష విధించింది హనుమకొండ కోర్టు. ఎస్సై జక్కుల పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామస్తుడు అయిన భయగాని సాంబయ్య 2015 సంవత్సర%శీ%లో కొత్తగట్టు సింగారం నుండి మందరిపేట క్రాస్ కి వచ్చే క్రమంలో వాహనాన్ని నిర్లక్షంగా అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి ఇద్దరి దుర్మారణానికి కారణం అయినందుకుగాను అప్పుడు ఉన్న ఎస్సై కే. ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేయగా శాయంపేట పోలీసుల దర్యాప్తులో నిందితుడికి హన్మకొండ కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5000 జరిమానా విధించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# ఇసుక కొరత పరిష్కరించి ధరల నియంత్రణకు చర్యలు తీసుకోండి

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**

ఇసుక కొరతను తక్షణమే పరిష్కరించడమే కాక, ఇంటి నిర్మాణానికి అవసరమైన ముడి సరుకుల ధరలపై ప్రభుత్వం నియంత్రణ విధించాలని సిపిఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్ డిమాండ్ చేశారు. సిపిఎం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, మంగళవారం పట్టణంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అన్నల్ దాస్ గణేష్ మాట్లాడుతూ, గత 15 రోజులుగా ఇందిరమ్మ ఇండ్లు మరియు ప్రైవేట్ ఇంటి నిర్మాణాల కోసం అవసరమైన ఇసుక అనుమతులు లేకపోవడంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ఇసుక బ్లాకుల్లో ఒక ట్రిప్పు ఇసుక ధర రూ.4000 నుంచి రూ.5000 వరకూ పలుకుతోందని, ఇది పేద ప్రజలకు భారం అవుతోందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు కేవలం 10 ట్రాక్టర్ల ఇసుక మాత్రమే ఇస్తామన్న ప్రభుత్వం నిర్ణయం సరైంది కాదని విమర్శించారు. నల్ల రేగడి భూముల్లో నిర్మాణాలకు ఎక్కువ ఇసుక అవసరమవుతుందని, ట్రిప్పుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఇంటి నిర్మాణాలకు ప్రతిరోజూ ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలని, ముడి సరుకు ల ధరలను నియంత్రించాలని అన్నారు. మైనింగ్ అధికారుల దాడులు నిలిపివేయాలని, అధికారులన్నీ సమన్వయంతో పని చేయాలన్నారు.




ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, కమిటీ సభ్యులు సూరం పద్మ, శ్రీరామ్ రమేష్ చంద్ర, సీనియర్ నాయకులు మిట్టపెల్లి రాజమల్లు, రాపెల్లి రమేష్, నక్క దేవదాస్, జిందాం కమలాకర్, బెజగం సురేష్, సిరిమల్లా సత్యం, కోలా శ్రీనివాస్, బింగి సంపత్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వినతిపత్రం కూడా అందజేయబడిందని పార్టీ నాయకులు తెలిపారు.

# ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## – కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**వేద న్యూస్, వేములవాడ** :విద్యాలయాల్లోని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉపాధ్యాయులను ఆదేశించారు. వేములవాడ మండలం చింతల్ ఠాణా ఆర్,ఆర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులను, అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. పాఠశాల భవనం అంతస్థు పైన కిచెన్ షెడ్ నిర్మించాలని, వెంటనే పనులు ప్రారంభించి, సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో నిత్యం చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి సారించి, నిత్యం అభ్యసన చేయించాలని కలెక్టర్ సూచించారు.డెస్క్ లు తక్కువగా ఉండడంతో, వేరే పాఠశాల నుండి తెప్పించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా కత్తెరపాక శ్రీనివాస్




**వేద న్యూస్, బోయినపల్లి :**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన ధూంధాం కళాకారుడు కత్తెరపాక శ్రీనివాస్ ని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఇన్చార్జి సిద్దిపేట శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కత్తెరపాక శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో కళాకారులది కిలక పాత్ర అని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులందరికీ ఉద్యోగాలు కల్పించాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు దరువు, అనువోజు వెంకటేశం, నకిరేకంటి కిరణ్, లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పొందుర్తి ధర్మేందర్, మాట్ల కుమార్, అశోక్, మహేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు



**వేద న్యూస్, ఇల్లంతకుంట :**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసిన డాక్టర్ జీవన జ్యోతి మరియు వైద్య సిబ్బంది అందరికలిసి సీట్లు పంచుకుని సంబరాలు జరుపుకుని అనంతరం మెడికల్ ఆఫీసర్ కు శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ జీవన జ్యోతి మాట్లాడుతూ వైద్యం అంటే వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే అవకాశం మా వైద్యులందరీ కి ఇవ్వడం వైద్యులందరూ వైద్య సిబ్బంది అందరికలసి ఆదేవుడికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ ఉన్నామని అన్నారు. అలాగే ప్రజలకు సేవ చేస్తున్నా మాకు సహకరిస్తున్న ప్రజలకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ మరొక్కసారి వైద్య సిబ్బంది కి మరియు ప్రజలకు అందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.ఈకార్యక్రమంలో హెచ్ ఈ ఓ .వెంకటరమణ ప్రసాద్, పి హెచ్ ఎన్ తారభాయ్, సూపర్వైజర్లు జవహర్, శోభారాణి, ఎల్ టి గిరిధర్, ఫార్మసీ ఆఫీసర్ శారద, స్టాఫ్ నర్సెస్ సుజాత, కవిత, ఎం.ఎల్.హెచ్.పి లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రాణదాతలకు పాదాభివందనం

## –జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మని ఇస్తారు. వైద్యం ఎలాంటిదైనా ఎంతటిదైనా కొన ఊపిరితో వచ్చిన రోగుల కోసం యముడితో పోరాడి బతికిస్తుంటారు.అందుకే వైద్యులను దేవుళ్ళతో పోల్చుతుంటారు. ప్రస్తుతం స్వార్ధ సమాజంలో చాలామంది వైద్యులు నిస్వార్ధంగా సేవలు అందిస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడుతున్నారు.కరోనా సమయంలోను అవిశ్రాంతంగా సేవలందించి లక్షల మందిని కాపాడారు.దైవం మన కంటికి కనిపించదు కానీ ధైర్యం నింపుతుంది వైద్యం మన ఆయుష్షును నిలుపుతుంది అందుకే వైద్యమే దైవం అలాంటి వైద్యం చేసే డాక్టర్ దేవుడితో సమానం డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం మిర్యాలగూడలోని జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ డాక్టర్స్ కి చిరు సన్మానం చేసి వారి సేవలను కొనియాడి వారిని గౌరవించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ జె.రాజు మాట్లాడుతూ డాక్టర్స్ డే విశిష్టతను తెలియజేస్తూ ప్రతి వైద్యులు కూడా వైద్యంతో పాటు సమాజానికి ఎంతో కొంత సేవ చేయడానికి ముందుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ డాక్టర్స్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కేస రవి, ఇంటూరు శ్రీనివాస్ రెడ్డి,బాలాజీ, తులసీరామ్ ముస్తాక్ అహ్మద్, విజేందర్,నాగు,బసవ పున్నారావు,రోహిత్, చక్రవర్తి, మోఈజ్ ,రఫీ,శ్రీనివాసరాజు, చక్రవర్తి నాగేశ్వరరావ్ ,మహేష్ కుమార్, నాగు నాయక్,వికాస్, జాఫర్ ,ఝాన్సీ లక్ష్మీబాయి ,స్వాతి,భవాని రెడ్డి వహీదా బేగం తదితరులను జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని నల్గొండ జిల్లా ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు షేక్ అహ్మద్, కార్యదర్శి తాజ్ బాబా, కార్యనిర్వాహక అధ్యక్షులు కొమరోలు యాదగిరి, ఫౌండేషన్ సభ్యులు కలిసి డాక్టర్స్ బృందానికి శాలువాతో సన్మానం చేసి మెమొంటో అందజేసి చిరు జ్ఞాపిక కూడా అందజేయడం జరిగింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వేద న్యూస్, గంగాధర :**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మల్లాపూర్ గ్రామనికి చెందిన కోలేపాక మల్లయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తుడి లచ్చన్న, మంగళవారం దహన సంస్కారాల కోసం ఆ కుటుంబానికి తనవంతు సహాయంగా 5000 రూపాయలు అందించారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారమే కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి



**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టంలో పేర్కొన్న విధంగా గ్రూప్ – 1, గ్రూప్ –2 , గ్రూప్ – 3 ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ డిమాండ్ చేశారు.మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ సభ ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి మోహన్ మాదిగ అధ్యక్షతన జరిగింది.అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎమ్మార్పీఎస్ విజయం సాధించిందని అన్నారు. ఈ ఎస్సీ వర్గీకరణలో అన్ని శాఖల్లో రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కానీ ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగలకు దక్కుండ కుట్రలు జరుగుతున్నాయని వాపోయారు. ప్రస్తుతం జరుగుతున్న విద్యా, ఉద్యోగ నియామకాల్లో మాదిగలు నష్టపోతున్నారని అన్నారు.కనుక ప్రభుత్వం ఈ విషయం మీద దృష్టి సారించి ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని కోరారు.ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగలకు దూరం చేయాలని చూస్తే సహించబోమని,అన్ని విద్యారంగ నియామకాల్లో,అన్ని ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమ మొదలైన తరువాతనే మాదిగ జాతికి గుర్తింపు గౌరవం లభించిందని అందువల్ల ఎస్సీ వర్గీకరణ విజయం తరువాత జరుగుతున్న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం జూలై 7 న ఘనంగా నిర్వహించి,జాతి జెండా పండుగగా భావించి ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు తలకొప్పుల సైదులు,జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య,జిల్లా ఉపాధ్యక్షులు మధు, జిల్లా సీనియర్ నాయకులు దైద రవిమాదిగ,మాచర్ల ప్రతాప్,ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకుడు బన్ని తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కనీస అవసరాలకు నోచని ఆసుపత్రులు

కొన్నిచోట్ల భవనాలు నిర్మించిన ప్రారంభం కానీ ఆసుపత్రులు, ఆసుపత్రులను ప్రారంభించినా సిబ్బంది లేమి, సిబ్బంది ఉన్న చోట యంత్ర పరికరాల లోటు, అనేక చోట్ల వైద్యాధికారులు వైద్యులు సిబ్బంది సేవ చేయడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ ప్రోత్సాహం కరువైన పరిస్థితులు, కనీస అవసరాలు మందులు ఇతర సౌకర్యాల కొరత వల్ల ప్రభుత్వ ఆసుపత్రులు అంటే ప్రజల్లో చిన్నచూపు. ఇన్నిటికి కారణం అవుతున్నటువంటి ప్రభుత్వ పాలసీ లో మార్పు రావాల్సిన అవసరం ఉంది .అభివృద్ధి చెందుతున్న భారత దేశంలో విద్యా వైద్య రంగాలు అభివృద్ధి చెందితే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడడంతో పాటు అసమానతలు అంతరాలు లేని వ్యవస్థను ఆవిష్కరించడం సాధ్యమవుతుంది. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అయినటువంటి భారతదేశంలో ప్రభుత్వ ప్రైవేటు రంగంలో వ్యవస్థలు కొనసాగడం సహజమే కానీ వైద్య ఆరోగ్య, విద్యా శాఖలు మాత్రం పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యం లోనే కొనసాగినట్లయితే సమాజంలో జ్ఞానాన్ని పెంపొందించడానికి ఆరోగ్య భద్రతను ఉచితంగా నాణ్యమైన స్థాయిలో అందించడం ద్వారా జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి అవకాశం ఉంటుందని రాజ్యాంగం నిర్మాతలు ఆశించి శాసించినారు కూడా. కానీ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఈ రెండు రంగాలను ముఖ్యంగా వైద్య రంగాన్ని ప్రభుత్వం తన సామాజిక బాధ్యతగా గుర్తించడానికి ముందుకు రాకపోవడాన్ని మనం నిరంతరం గమనించవచ్చు.దానికి ప్రత్యక్షమైనటువంటి సాక్ష్యాలు ప్రభుత్వాలే మద్దతిస్తూ పెంచి పెద్ద చేస్తున్నటువంటి ప్రైవేటు ఆసుపత్రులు అని చెప్పక తప్పదు .వైద్యాన్ని విద్యను ఉచితంగా అందివ్వడానికి ఏ రాజకీయ పార్టీ కూడా రాజ్యాంగం ప్రకారంగా హామీ ఇవ్వలేదు కనీసమైన ప్రకటన కూడా చేయలేదు ఇప్పటివరకు. అందుకే ప్రభుత్వ రంగంలో అవి నామమాత్రంగానే మిగిలిపోతూ ఉంటే అరకొ ర బడ్జెట్ కారణంగా కనీస సౌకర్యాలు కూడా అందించలేకపోవడంతో ప్రజలు ప్రైవేటు వైద్యశాలల మీద ఆధారపడక తప్పడం లేదు.తద్వారా వాళ్ళ ఆదాయంలో అగ్ర భాగం వైద్య అవసరాలకే ఖర్చు చేయడం వలన కొనుగోలు శక్తి తగ్గి పేదరికంలోకి జారుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తుల వాళ్ళ తో పాటు పట్టణ ప్రాంతాలలో చిరు ఉద్యోగులు ఇతర కార్మికులు పేద వర్గాలు అంతా కూడా వైద్య అవసరాలకు ప్రైవేటు ఆసుపత్రుల మీద ఆధారపడిన కారణంగా అప్పుల పాలయ్యి ఎంతోమంది ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్న సందర్భాలను పాలకులు ఎప్పుడైనా గమనించారా?

ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉంటే ప్రజలు ముఖ్యంగా పేదవర్గాలు ప్రైవేట్ ఆసుపత్రులకు ఎందుకు వెళ్తారు? అరకొర సౌకర్యాలతో కునారిల్లి పోతున్న ప్రభుత్వ వైద్య రంగాన్ని పాలకులు మరింత నీరుగార్చే ప్రయత్నం చేయడం వలన కనీస మైనటువంటి మందులు సౌకర్యాలు పరీక్షలు లేకపోవడం రిపోర్టులను ఇవ్వడానికి కూడా పేపరు అందుబాటులో లేనటు వంటి దయనీయ పరిస్థితులు ఇవాళ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయంటే అర్థం చేసుకోవచ్చు .ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు సిబ్బంది సూపరెంటెంట్ల స్థాయిలో మరిన్ని సేవలను అందుబాటులోకి తేవడానికి ప్రయత్నిస్తున్న వాళ్లు కూడా అనేక ఆసుపత్రిలో మనకు దర్శనమిస్తారు. అలాంటివాళ్లు నిధుల కొరతను అధిగమించడానికి అధికారుల దృష్టికి తీసుకుపోయి నప్పటికీ ఫలితం లేకపోవడంతో నిరాశకు గురై ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలోకి నెట్టివేయబడుతున్నారు. ఈసీజీ, ఎక్స్రేలు, స్కానింగ్, ఎంఆర్ఐ, సిటీ స్కాన్, దంతాలకు సంబంధిం చినటువంటి స్కానింగ్ తో పాటు వివిధ అవయవాలను పరీక్షించే అనేక పరీక్షలకు సంబంధించినటువంటి సౌకర్యాలు ప్రభుత్వ ఆసుపత్రిలో లేకపోవడం జిల్లా ఆసుపత్రి లోపల కూడా ఈ రకమైన కనీస సౌకర్యాలకు నోచుకోని పరిస్థితులలో ఇష్టారాజ్యంగా వెలుస్తున్నటువంటి ప్రైవేటు ఆసుపత్రులు నిత్య కళ్యాణం పచ్చ తోరణం లాగా వర్ధిల్లుతూ ఉంటే దానికి బాధ్యులు పాలకులు కాదా? ప్రభుత్వాలు తమ బడ్జెట్లో వైద్య రంగానికి కేటాయిస్తున్న నిధులను ఒక్కసారి పరీక్షించుకుంటే వారికి అర్థమయిపోతుంది ఇప్పటికీ అనేక విభాగాలలో పనిచే స్తున్నటువంటి వాళ్ళు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో 13,000, 17000 మొక్కుబడి వేతనముతో బతుకుతున్నారంటే వాళ్ళు ఏ రకంగా సర్వీసు చేయగలరు అర్థం చేసుకోవాలి. రాత్రి పగలనకా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడం కోసం పనిచేసేటువంటి వైద్య సిబ్బందికి వేతనాలు సరిపోయే స్థాయిలో ఇచ్చి పని తీసుకుంటే అర్థం ఉంటుంది కానీ ఏక మొత్తం వేతనంతో నిర్బంధంగా పనిచేయించుకోవడం అంటే ప్రభుత్వ రంగంలో వెట్టి చాకిరిని ప్రోత్సహించడమే కదా? ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎంపీలు శాసన మండలి సభ్యులు ఇతరులు పొందుతున్నటువంటి ప్రభు త్వ సౌకర్యాలను గనుక గమనిస్తే ఊహకు కూడా అంద నటువంటి స్థాయిలో అనుభవిస్తున్నారని మనకు తెలుస్తున్నది. మరి క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి మాత్రం అరకొర వేతనాలు ఇచ్చి చాకిరీ చేయించుకుంటామంటే అది ఎలా కుదురుతుంది? నాణ్యమైనటువంటి మందులు లేని పరిస్థితిలో రోగాలను నయం చేయడానికి అప్పుడప్పుడు సిబ్బంది బయటి మందుల షాపులకు రెఫర్ చేయవలసిన అవసరం కూడా ఉంటు ంది అంటే డబ్బులు లేకనే ప్రభుత్వ దవాఖానకు వచ్చినప్పుడు ప్రైవేటుగా మందులు కొనుక్కోవాలంటే కష్టమే కదా! అలాంటి దుస్థితి రాకుండా చూడాలంటే ఆయా ఆసుపత్రి యొక్క స్థాయిని బట్టి అక్కడ ఉండాల్సినటువంటి మందులు సౌకర్యాలు సిబ్బంది, యంత్ర పరికరాలను ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ముందుకు పోవాల్సిన అవసరం చాలా ఉన్నది. భవనాల నిర్మాణానికి ముందుకు వచ్చినంత స్థాయిలో సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వాలు ముందుకు రావడం లేదు. అంటే భవన నిర్మాణాల ద్వారా లబ్ధి పొందడానికి అని కొందరు విమర్శిస్తున్న నేపథ్యంలో ఆ విమర్శలను తిప్పి కొట్టాలంటే భవనాల నిర్మాణంతో పాటు సౌకర్యాల కల్పనలో కూడా ప్రభుత్వాలు ముందు వరుసలో ఉండాల్సినటువంటి అవసరం ఉంది. అంతెందుకు విద్యా వైద్య రంగాలకు ప్రభుత్వాలు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ప్రజల కనీస అవసరాలను తీర్చగలిగితే మిగతా ఏ అవసరాలను తీర్చడానికి హామీ ఇవ్వవలసినటువంటి అవసరం లేదు. స్వతంత్రంగా సాధించుకున్నటువంటి వృత్తి ఉపాధి ద్వారా ఆదాయాలను సమకూర్చుకొని ఆత్మగౌరవంతో జీవించడానికి ప్రజలు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు

# వైద్య శాఖ అధికారుల ‘గురుకుల’ సందర్శన

**వేద న్యూస్, జమ్మికుంట:**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను మంగళవారం జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి, డిప్యూటీ డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ చందు సందర్శించారు. వసతి గృహంలోని వాటర్ ప్లాంట్‌ను, వంటగదిని పరిశీలించి.. వాటర్ ప్లాంట్‌లో వాటర్ లీకేజీ కాకుండా చూసుకోవాలని సూచించారు. వంటగది లోకి ఈగలు దోమలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వంటగదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని తగు సూచనలు సలహాలు ప్రిన్సిపాల్ కు ఇచ్చారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ..విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చేతులను శుభ్రపరచుకునే విధానం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, కాలానుగుణంగా వర్షాకాలంలో సంభవించే వ్యాధుల మీద దోమల ద్వారా సంభవించే వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, మెదడువాపు, నీటి ద్వారా సంభవించే అతిసారం, టైఫాయిడ్, జాండీస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం,వ్యాధుల లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలను,డ్రై డే మీద అవగాహన కల్పించారు.

# రోడ్ల పైన చెత్త వేస్తే జరిమానా తప్పదు

## – కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**



రోడ్ల పైన చెత్త వేస్తే జరిమానా తప్పదని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ హెచ్చరించారు. మంగళవారం క్షేత్రస్థాయి సానిటేషన్ పర్యటనలో భాగంగా ఏనుగుల గడ్డ ప్రాంతంలో టీ షాపు నిర్వాహకుడు వాడిన టీ కప్పులతో పాటు చెత్తను రోడ్డుపై వేయడంతో ఆగ్రహించిన కమిషనర్ షాపు నిర్వాహకుడికి రూ. 10 వేలు పెనాల్టీ విధించాలని ఆదేశించిన నేపథ్యంలో అధికారులు జరిమాన విధించి వసూలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని షాపు నిర్వాహకులు వారి దుకాణాల నుండి వచ్చే చెత్తను కార్పొరేషన్ నుండి వచ్చే చెత్త తరలింపు వాహనాలకు మాత్రమే అందజేయాలని దుకాణ దారులు చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకొని అందులోనే వేసి స్వచ్ఛ ఆటోలకు అందించాలని అన్నారు. ఇష్టానుసారంగా చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్లమీద వేస్తే జరిమానాలు విధించడం జరుగుతుందని నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా నగర వాసులు వివిధ దుకాణదారుడు బల్దియాకు సహకరించాలని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## – మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**వేద న్యూస్, జమ్మికుంట:**




ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, వారి కాళ్ల మీద వారు నిలబడే విధంగా మున్సిపల్, మెప్మా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని అర్పిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అర్పిల అందుబాటులో ఉన్న సంఘ సభ్యులను ఏదైనా పనిలో నిమగ్నమయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మున్సిపాలిటీ పరిధిలో కొన్ని యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో ముఖ్యంగా దోభి, వాటర్ ప్లాంట్ వంటి యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు చెత్త సేకరణలో భాగస్వాములు అయ్యే విధంగా చూడాలని, హోమ్ కంపోస్టు తయారీ ప్రతి ఆర్పీ ఐదు చొప్పున లక్ష్యంగా తీసుకొని ఇంటి వద్దనే హోమ్ కంపోస్టు చేయాలన్నారు. రానున్న వర్ష కాలంలో వీలున్న ప్రతి ఇంటి వద్ద కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. మహిళల వల్లనే మున్సిపాలిటీ జీరో ప్లాస్టిక్ సాధ్యమవుతుందని, ఈ విషయాన్ని ప్రతి సంఘ సభ్యులకు వివరించి, వారు ప్లాస్టిక్ వాడకుండా ఉండేలా చూడాలన్నారు. సంఘ సభ్యులకు లోన్ ఇప్పించడం, సంఘంలో లేని వారిని గుర్తించి వారిని సంఘంలో ఉంచి వారికి కూడా లోన్ ఇప్పించాలన్నారు. సీఐజీ గ్రూప్ లు ప్రతి ఆర్పీ గుర్తించి, వాటిని బ్యాంకులలో ఖాతాలు తీసి వారికి లోన్ ఇప్పించాలన్నారు. సంఘంలోని సభ్యులు లోన్ తీసుకొని కట్టని వారిని గుర్తించి లోన్ రికవరీ చేయాలన్నారు. కార్యక్రమంలో మెప్మా ఎడిఎంసి మల్లీశ్వరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, సి.ఎల్. అర్పిలు జ్యోతి, మంజుల, టి.ఎల్.ఎఫ్.ఆర్పీ సరళ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ట్యాంకర్ నౌకకు ప్రమాదం

**వేద న్యూస్, న్యూఢిల్లీ :**

గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో భారీ అగ్నిప్రమాదానికి గురైన ఒక ఆయిల్ ట్యాంకర్‌కు భారత నౌకాదళం అండగా నిలిచింది. ప్రమాదంలో చిక్కుకున్న 14 మంది భారతీయ సిబ్బందిని రక్షించేందుకు వేగంగా స్పందించి, సహాయక చర్యలు చేపట్టింది. విధి నిర్వహణలో ఉన్న ఐఎన్ఎస్ తబార్ నౌక, అత్యవసర సందేశం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని తన కర్తవ్యాన్ని నిర్వర్తించింది. వివరాల్లోకి వెళ్తే, పలావు దేశానికి చెందిన ‘ఎంటీ యూ చెంగ్ 6’ అనే ఆయిల్ ట్యాంకర్, భారత్‌లోని కాండ్లా పోర్టు నుంచి ఒమన్‌లోని షినాస్‌కు బయలుదేరింది. ఈ నౌక గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ప్రయాణిస్తుండగా నిన్న దాని ఇంజిన్ రూమ్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదం కారణంగా నౌకలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ట్యాంకర్ సముద్రంలో నిస్సహాయ స్థితిలో ఆగిపోయింది. ఆ సమయంలో ట్యాంకర్‌లో 14 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే ట్యాంకర్ సిబ్బంది అత్యవసర సహాయం కోసం సందేశాలు పంపారు. అదే సమయంలో గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో మిషన్‌లో ఉన్న భారత నౌకాదళానికి చెందిన స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తబార్‌కు ఈ సమాచారం అందింది. ప్రమాద తీవ్రతను గ్రహించిన ఐఎన్ఎస్ తబార్ సిబ్బంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆ ట్యాంకర్ ఉన్న ప్రాంతానికి చేరుకున్నారు. ఈ ఘటనపై భారత నౌకాదళం అధికారికంగా స్పందించింది. “గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో విధుల్లో ఉన్న మా ఐఎన్ఎస్ తబార్ నౌక నిన్న ఎంటీ యూ చెంగ్ 6 నుంచి వచ్చిన అత్యవసర సందేశానికి స్పందించింది” అని నేవీ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.

# హక్కుల రక్షణకు పోరాటం

మొదటి పేజీ తరువాయి

వాహకం ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ నీటి వాటా దక్కాలని పేర్కొన్నారు. కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి తెచ్చారని చింతించారు. ప్రాజెక్టులు పూర్తి కాకపోవడంతో 299 టీఎంసీలు వాడుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదని ఆగ్రహించారు. ఏపీ మాత్రం పూర్తి చేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

# ‘సిగాచి’పై సమగ్ర దర్యాప్తు

మొదటి పేజీ తరువాయి

న్నారని వెల్లడించారు. ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం ఇప్పించాలని ఆదేశించాం. ఇందులో తీవ్రంగా గాయపడి పని చేసుకోలేని స్థితిలో ఉంటే వారికి 10 లక్షల రూపాయలు, గాయాలపాలై కొంతకాలం పనిచేయలేని వారికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. క్షతగాత్రులకు వైద్య సహాయం, చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చు ప్రభుత్వం భరిస్తుంది. బాధితులకు నూటికి నూరు శాతం అండగా ఉంటుంది. వారి పిల్లల చదువుల బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. భవిష్యత్తులో ఇలాంటివి జరక్కుండా స్పష్టమైన విధానంతో అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరక్కుండా కార్యాచరణ ఉంటుంది. క్రమం తప్పకుండా ఫ్యాక్టరీల్లో తనిఖీలు చేస్తూ, అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు యాజమాన్యాలు పొరపాట్లను ఎప్పటికప్పుడు సరిదిద్దుకోవాలి. అని చెప్పారు. అనంతరం ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాధితులను ముఖ్యమంత్రి పరామర్శించారు.

## విమానాశ్రయాలకు ఆగని

# బాంబు బెదిరింపులు

**వేద న్యూస్, డెస్క్:**

దేశంలో బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా మూడు విమానాశ్రయాలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఉత్తరప్రదేశ్ ఆగ్రా, కర్ణాటకలోని హుబ్బళ్లి , మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్ ఎయిర్‌పోర్ట్సుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈమెయిల్స్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ బెదిరింపులపై ఆయా ఎయిర్‌పోర్ట్స్ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు విమానాశ్రయాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రయాణికులు, ఎయిర్‌పోర్ట్స్ ప్రాంగణాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. అవి బూటకపు బెదిరింపులుగా అధికారులు తేల్చారు. ఈ మేరకు ఘటనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈమెయిల్ ఐడీ ఆధారంగా బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

# అండమాన్ సముద్రంలో వరుస భూకంపాలు

వేద న్యూస్, డెస్క్ : అండమాన్ సముద్రంలో వరుస భూకంపాలు సంభవించాయి. ఇవాళ ఉదయం నుంచి ఏకంగా మూడు సార్లు భూ ప్రకంపనలు నమోదయ్యాయి. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4 కంటే ఎక్కువగానే ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. తొలుత సోమవారం ఉదయం 10:09 గంటల సమయంలో భూమి కంపించింది. భూకంపం తీవ్రత 4.7గా నమోదైంది. ఆ తర్వాత గంటన్నరకే అంటే ఉదయం 11:22కు మరోసారి భూమి కంపించింది. అప్పుడు భూకంపం తీవ్రత 4.6గా నమోదైంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12:06కి మరోసారి భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. 4.7తీవ్రతతో కంపించినట్లు ఎన్‌సీఎస్ వెల్లడించింది. వరుస ప్రకంపనలతో సముద్రంలో అల్లకల్లోలం నెలకొంది. కెరటాలు ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. తీర ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు తెలిసింది.

వేద న్యూస్

బుధవారం, జులై 02, 2025

# కళాశాలలో మెరుగైన బోధన అందించాలి

మొదటి పేజీ తరువాయి సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 10 ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిధిలో మొదటి సంవత్సరం 1777 అడ్మిషన్స్ సాధించడం లక్ష్యం కాగా 63శాతం 1116 మంది విద్యార్థులు ఎనరోల్ చేసుకోవడం జరిగిందని అన్నారు. జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలలో సివిల్ వర్క్ , విద్యుత్ సరఫరా, పారిశుధ్య, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పన, మైనర్ రిపేర్ పనులకు ప్రభుత్వం 1కోటి 80 లక్షల రూపాయల మంజూరు చేసిందని, నిధులను సద్వినియోగం చేసుకుంటూ మర మ్మత్తు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలలో అందించే విద్య నాణ్యత పెరగాలని అన్నారు.

లెక్చరర్ సకాలంలో కళాశాలకు హాజరు కావాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన జరగాలని అన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో సప్లమెంటరీ పరీక్షలు ముగిసిన తర్వాత వేములవాడ, ఎల్లారెడ్డి పేట, ఇల్లం తకుంట కళాశాలలో ఫలితాలు తక్కువగా వచ్చాయని తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో ఇంటర్ విద్య చాలా వెనకబడిందని, మౌలిక వసతుల కల్పన పనులు, పరీక్ష ఫలితాలో చాలా ఇంప్రూవ్ కావాలని అన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం అవస రమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి జూనియర్ కళాశాలలో రెగ్యులర్ గా స్టూడెంట్ కౌన్సిలర్ల ద్వారా విద్యార్థులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. జూనియర్ కళాశాలలో యాంటి డ్రగ్స్ కమిటీ ఏర్పాటు చేసి పోలీసుల సహకారంతో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులకు కెరియర్ కౌన్సిలింగ్ అందించాలని అన్నారు. జూనియర్ కళాశాలలో క్రీడలు ఆడు ఎందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మన జిల్లాలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు మెడిసిన్, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షల కోసం అందించిన ప్రత్యేక శిక్షణ కారణంగా మంచి ఫలితాలు సాధించారని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలని అన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, ఇతర పోటీ పరీక్షల పుస్తకాలు , టెన్నిస్ కోర్ట్ టేబుల్ టెన్నిస్ క్యారం బోర్డులు చెస్ బోర్డులు ఏర్పాటు చేసి అందించాలని అన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆ రూట్ లలో కాలేజీ సమయాలకు అనుగుణంగా బస్సులు నడిచేలా ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు

**వేద న్యూస్, చొప్పదండి :**

లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం ను చొప్పదండి పట్టణం లోని కమ్యునిటీ హెల్త్ సెంటర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు మంచి ఆరోగ్యం, వైద్య సేవలు అందించే పవిత్ర వృత్తి లో ఉన్న వైద్యులను గుర్తించి సన్మానించడం మా చొప్పదండి లయన్స్ క్లబ్ అదృష్టమున్నారు. డాక్టర్ బి.సి. రాయ్ జయంతిని పురస్కరించుకుని 1962లో కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జులై 01 వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం (నేషనల్ డాక్టర్స్ డే) నిర్వహించడం జరుగుతుంది. కావున మేము ఈ రోజు వైద్యులను సన్మానించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా చొప్పదండి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తన, విశిష్ట అతిథి గా రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్, క్లబ్ అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ, సెక్రటరీ సిరిపురం రాజు, కోశాధికారి పిట్టల వెంకటేష్, జోన్ చైర్మన్ చింతల రవి, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ కొల్లూరి ఆనందం, వల్లాల కృష్ణహరి, పెద్ది లక్ష్మీ కాంతం, తాటికొండ శ్రీనివాస్, తొడుపునూరి లక్ష్మయ్య, వల్లాల జగన్, రీజియన్ సెక్రటరీ మహేశుని మల్లేశం, మాదూరి శ్రీనివాస్, తాటి పెల్లి శివ కుమార్, వైద్యులు పాల్గొన్నారు.




# బీజేపీ కొత్త స్టేట్ చీఫ్‌కు శుభాకాంక్షలు



## - హుస్నాబాద్ సెగ్మెంట్ పార్టీ నేతలు

**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌కి హుస్నాబాద్ నియోజకవర్గం తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గ పార్టీ నేతలు హైదరాబాద్‌లో పార్టీ నూతన అధ్యక్షుడి ప్రమాణ ప్రోగ్రామ్‌కు హాజరై విషెస్ చెప్పారు. సామాన్య కార్యకర్తకు పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గొప్ప విషయమని నాయకులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 'స్థానిక' ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్, సైదాపూర్ మండల అధ్యక్షులు దాంచనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎస్ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

**వేద న్యూస్, జమ్మికుంట**

తెలంగాణ జనసమితి పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షునిగా పల్లెర్ల శ్రీనివాస్ ను నియమిస్తున్నట్టు తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ మోరే గణేష్ తెలిపారు. తెలంగాణ జన సమితి యువజన విభాగంలో చురుకుగా పాల్గొని.. పలు సమస్యల పట్ల అనేక పోరాటాల్లో పాల్గొన్న పల్లెర్ల శ్రీనివాస్ కి ఈ అవకాశం కల్పించాల్సిందిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు, మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి సూచన మేరకు తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎంఎల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని తెలిపారు. మునుముందు ప్రజల సమస్యల పట్ల పార్టీ బలోపేతం పట్ల కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పల్లెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు కి, మహిళా విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, జిల్లా కన్వీనర్ మోరే గణేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతి ఉద్యోగి కి పదవి విరమణ సహజం

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని సల్కునూరు సహకార సంఘం చైర్మన్ గడ్డం స్పృధర్ రెడ్డి అన్నారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలోని సల్కునూరు గ్రామంలో సొసైటీ సంఘంలో పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సల్కునూరు సొసైటీలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న వెంకట్ రెడ్డినీ ఆయన సిబ్బందితో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉద్యోగితను చేసిన సేవలు ప్రజలకు గుర్తు వున్నప్పుడే తను చేసిన సేవకు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఇరుగుమంగమ్మ వెంకటయ్య, పోరెడ్డి గూడెం మాజీ సర్పంచ్ కోటిరెడ్డి, అలుగుబెల్లి సుధాకర్ రెడ్డి, భీమనపల్లి మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు వెంకట్ రెడ్డి, హరికృష్ణ, సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమావత్ రమా, పళ్ళ బిక్షం, లింగయ్య, భూపతి సైదులు, జానకమ్మ జయసుధ జానకి రాములు, సొసైటీ సీఈఓ వాకిటి నరేష్, సొసైటీ సిబ్బంది వెంకన్న, సాయి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా మెగా హెల్త్ క్యాంపు

మొదటి పేజీ తరువాయి సందర్భంగా రోగులకు వివిధ పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం వివిధ ఆరోగ్య సంబంధిత వైద్యులను సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ ఎం శ్రీనివాస్ ,ఎఫ్ ఓ జి ఎస్ ఐ అధ్యక్షులు డాక్టర్ ఎన్ పద్మలత ,ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ అభినయ్, ఎఫ్ ఓ జి ఎస్ ఐ సెక్రెటరీ డాక్టర్ స్రవంతి,వైద్యులు స్వప్న ,సంతోష్ రమణారావు ,నల్ల మధు తిరుపతి రజని గోపీనాథ్ ,సతీష్ ,రాజేందర్ ,అజిత్ కుమార్, నాగార్జున, శశిధర్ బోయినపల్లి ఆర్ఎంపీడాక్టర్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# వానమామలై పదవీ విరమణ

- అపర భద్రాద్రిలో పాతికేళ్లగా పాచక వృత్తి
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మానం



**వేద న్యూస్, ఇల్లందకుంట:**

అపర భద్రాద్రి ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానంలో గత 25 ఏళ్ల నుంచి పాచక వృత్తిలో కొనసాగిన వానమామలై లోకాచార్యులు..పదవీకాలం జూన్ 30 తో ముగిసింది. ఈ సందర్భంగా మంగళవారం ఆయన పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, ఆలయ కమిటి సభ్యులు రవికిరణ్, పరమేశ్వర్, శ్రీనివాస్, కిషన్ రెడ్డి, రాజేందర్, చిరంజీవి, మల్లేష్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, మధూకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నాగరాజు.. ఈ ప్రోగ్రాం కు హాజరై.. సదరు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె. సుధాకర్‌ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శేషం వంశీధరాచార్యులు, నవీన్ శర్మ .. వానమామలై లోకాచార్యులు వారికి దాశీర్వచనం చేసి శాలువాతో ఘనంగా సత్కరించినారు. కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం



**వేద న్యూస్, చొప్పదండి :**

చిన్నప్పుడు తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు, సహ విద్యార్థి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆర్థిక సహాయంను మిత్రులందరూ కలిసి అందజేశారు. వివరాల్లోకి వెళితే చొప్పదండి పట్టణానికి చెందిన కల్లెపల్లి విజయ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆరోగ్యానికి గురై ఆర్థిక సమస్యల వలన కారణంగా ఇబ్బంది పడుతున్నాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకుని విదేశాలలో, దేశంలో స్థిరపడిన విజయ్ స్నేహితులు తమవంతుగా 43 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆరోగ్యాన్ని బాగుపరచుకోవాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సాంబార్ శ్రీనివాస్, పచునూరి తిరుపతి, ముగ్దం నరేందర్ గౌడ్, తాళ్లపల్లి శివ, గుండేటి కనకరాజు, రుద్ర సుధాకర్ పాల్గొన్నారు.

# మాకు న్యాయం జరిగేదెప్పుడు..!

SAHARA INDIA PARIWAR

చేసిన ఇంతవరకు అకౌంట్లో ఒక్క రూపాయి కూడా పడలేదని లబోదిబోమన్న బాధిత కుటుంబాలు. బాధిత కుటుంబాలు సిరిసిల్ల సహారా బ్యాంక్ వెళ్లి అడగ్గా వస్తాయమ్మా మీ డబ్బులు వడ్డీతో సహా వస్తాయమ్మా ఎక్కడికి వెళ్తాయి అని చెపుతున్నప్పటికీ ఎన్ని సంవత్సరాలు సార్ వస్తాయని చెబుతున్నారు కానీ రావడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఎల్లారెడ్డిపేట గొల్లపల్లి, బొప్పాపూర్, నారాయణపూర్, చుట్టుపక్కల గ్రామాల్లో దాదాపు రెండు కోట్ల విలువ చేసే బాండ్లు పాస్బుక్కులు ఉంటాయని అంచనా. ఏండ్లు గడుస్తున్న స్పందించని అధికారులు దీనికి సంబంధించిన అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073